హామీలు నిజం.. అమలు అబద్ధం

గ్యారెంటీలపై చేతులెత్తేసిన కాంగ్రెస్

రైతుభరోసా లేదు.. రుణమాఫీ ఊసేలేదు

కాంగ్రెస్‌పై జనాగ్రహం

2

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

గురువారం THURSDAY 9.5.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 10+10 Pages: 10+10 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 315 ‖ వెల (Price) రూ.6.50 | వైశాఖ మాసం ప్రారంభం

గురువారం, సూర్యోదయం: 5-46, సూర్యాస్తమయం: 6-39. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి ఉదయం 6-21 వరకు, తదుపరి విదియ తెల్లవారుజామున 4-18 గంటలకు. నక్షత్రం: కృత్తిక పగలు 11-55 వరకు. వర్జ్యం: రాత్రి 3-10 నుంచి తెల్లవారుజామున 4-42 వరకు. రాహుకాలం: పగలు 1-48 నుంచి పగలు 3-25 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-04 నుంచి ఉదయం 10-53 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-12 నుంచి సాయంత్రం 4-03 వరకు. అమృతకాలం: ఉదయం 9-41 నుంచి ఉదయం 11-10 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

దక్షిణాదివారు ఆఫ్రికా వాళ్లలా ఉంటారు!

కాంగ్రెస్ నేత, టెక్నోక్రాట్ శామ్ పిట్రోడా జాతి వివక్ష వ్యాఖ్యలు

- శ్వేతజాతీయుల్లా ఉత్తరాది వాళ్లు!
- కాంగ్రెస్ మేధావి అసంబద్ధ వ్యాఖ్య
- ఎన్నికల వేళ రాజకీయ దుమారం
- పార్టీకి సంబంధం లేదన్న కాంగ్రెస్
- రాష్ట్రపతిని అవమానించారు: మోదీ

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): దేశంలో 'వారసత్వ పన్ను' ఉండాలంటూ ఇటీవల దుమారం రేపిన కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను వైవిధ్య దేశంగా అభివర్ణించే క్రమంలో దక్షిణాది ప్రజలను ఆయన ఆఫ్రికన్లతో పోల్చారు. ఈ మేరకు ఇంగ్లిష్ వార్తా పత్రిక 'ది స్టేట్స్‌మన్'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల వేళ పిట్రోడా వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు తలనొప్పిగా మారినట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. '75 ఏండ్ల స్వతంత్ర్య భారతావనిలో మనమంతా కలిసి చక్కని వాతావరణంలో జీవిస్తున్నాం. మనది ఎంతో వైవిధ్యమైన దేశం. అక్కడక్కడ చిన్న కొట్లాటలు జరుగుతున్నా.. మనమంతా ఒక్కటే అనే భావనతో కలిసే ఉంటున్నాం. తూర్పున ఉన్న ప్రజలు చైనీయుల్లా.. పశ్చిమవాసులు అరబ్బులుగా.. ఉత్తరాది వాళ్లు శ్వేతజాతీయులుగా.. దక్షిణాది వాళ్లు ఆఫ్రికన్ల మాదిరిగా కనిపిస్తారు. ఎవరెలా ఉన్నా.. మనమంతా 2వ పేజీలో

పదవికి రాజీనామా

తన వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవ్వడంతో కాంగ్రెస్ ఓవర్సీస్ చైర్మన్ పదవికి పిట్రోడా రాజీనామా చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దీన్ని ఆమోదించారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ వెల్లడించారు.

రేవంత్ సర్కారుపై టీచర్ల వి'ముఖ'త!

- ఫేషియల్ అటెండెన్స్‌పై మండిపాటు
- ఓటేసినందుకు మోసం చేస్తారా?
- ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం
- తడాఖా చూపిస్తామని హెచ్చరిక

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ) : 'రాష్ట్రంలో ఉద్యోగులు సక్రమంగా పనిచేయాలి. కానీ, ఎవరూ సరిగా విధులు నిర్వర్తించడంలేదని నాకు తెలుసు. పాలనను గాడిన పెట్టాల్సిన అవసరముంది. అన్నిప్రభుత్వశాఖల్లో ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్)ను అమలు చేస్తాం. ఇందుకోసం తగిన చర్యలు తీసుకోండి' ఎంసీఆర్‌హెచ్చార్డీలో గతంలో 2వ పేజీలో

బీఆర్ఎస్‌తోనే బీజేపీకి చెక్!

మైనార్టీ ప్రముఖుల నిర్ణయం

రహస్య సర్వేతో వ్యూహ రచన

- 5 నెలల్లోనే తెలంగాణలో కాంగ్రెస్ బలహీనం
- మెజారిటీ సీట్లలో ఆ పార్టీది మూడో స్థానమే
- దానికి ఓటేస్తే కమలానికి మేలు చేకూర్చినట్టే
- కేసీఆర్ అండతోనే మోదీ పార్టీని అడ్డుకోగలం
- దేశవ్యాప్తంగానూ కాంగ్రెస్ పనితీరు బాగాలేదు
- అన్ని రాష్ట్రాల్లో బీజేపీని ఆపేది ప్రాంతీయ పార్టీలే
- క్షేత్రస్థాయి ముస్లింలకు స్పష్టమైన సంకేతాలు

దేశవ్యాప్తంగా రాజకీయ పరిణామాల దృష్ట్యా రాహుల్ నేతృత్వంలోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే పరిస్థితులు లేవా? పలు రాష్ట్రాల్లోనూ ప్రాంతీయ పార్టీలే కమలం పార్టీ దూకుడుకు కళ్లెం వేస్తున్నాయా? కాంగ్రెస్‌పై ఆశలు ఆవిరైపోయినట్టేనా? తెలంగాణలోనూ బీజేపీని నిలువరించటం బీఆర్ఎస్‌తోనే సాధ్యమా? ఇలాంటి ఎన్నో ఆసక్తికరమైన సందేహాలన్నీ అక్షర సత్యాలేనని ఓ రహస్య సర్వే స్పష్టం చేస్తున్నది.

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, కీలకంగా భావిస్తున్న ముస్లిం మైనార్టీ పెద్దలు.. బీజేపీని నిలువరించేందుకు పెద్దఎత్తున వ్యూహ రచన చేస్తున్నారు. ఇందులో భాగంగానే తెలంగాణతో సహా దేశవ్యాప్తంగానూ ఒక రహస్య సర్వే చేయించుకున్నారని విశ్వసనీయంగా తెలిసింది. బీజేపీని నిలువరించేందుకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? ఎన్నికల్లో ఎటువైపు అడుగులు వేయాలి? అన్న ప్రధాన ఎజెండాతో చేపట్టిన ఈ సర్వేలో అనేక ఆసక్తికర అంశాలు వెల్లడైనట్టు భోగట్టా. సర్వే వివరాలన్నింటినీ క్రోడీకరించిన మైనార్టీ పెద్దలు ఇప్పటికే క్షేత్రస్థాయికి స్పష్టమైన సంకేతాలు పంపినట్టుగా సమాచారం. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలే బలమైన రాజకీయ శక్తులుగా నిలబడి బీజేపీని నిలువరిస్తున్నాయని, కాంగ్రెస్‌తో లాభం లేదని సర్వేలో తేలినట్టు సమాచారం. అందుకే జాతీయంగా గంపగుత్తగా ఒక నిర్ణయం తీసుకోవడం కంటే.. ఎక్కడికక్కడ ఆయా రాష్ట్రాల్లోని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని మైనార్టీ పెద్దలు ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా బీజేపీ జాతీయ అధిష్ఠానం ఎన్నో ఆశలు పెట్టుకున్న తెలంగాణలో ఆ పార్టీని దెబ్బకొట్టాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని 2వ పేజీలో

కొల్లాపూర్ పట్టణంలో మంత్రి జూపల్లి కృష్ణారావును నిలదీస్తున్న మహిళలు

6 గ్యారెంటీల అమలేది?

మంత్రి జూపల్లికి నిరసన సెగ.. చుట్టుముట్టి నిలదీసిన మహిళలు

గాయి చేస్తే పనులు జరగవు.. మహిళలను బ్లాక్‌మెయిల్ చేసిన మంత్రి

గద్వాల జిల్లాలోనూ కాంగ్రెస్, సీపీఎం నేతలను నిలదీసిన ఉపాధి కూలీలు

కొల్లాపూర్ రూరల్/ఉండవెల్లి, మే 8: అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఓ మంత్రికి, కాంగ్రెస్ నేతలకు ఊహించని విధంగా నిరసన సెగ తగిలింది. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలోని 11వ వార్డులో బుధవారం ఎన్నికల ప్రచారానికి వెళ్లిన మంత్రి జూపల్లిని స్థానిక మహిళలు ఆరు గ్యారెంటీల అమలుపై నిలదీశారు. గ్యారెంటీలను ఎందుకు అమలు చేయలేదంటూ వారు మంత్రిని చుట్టుముట్టి ప్రశ్నల వర్షం కురిపించారు. దీంతో కొంత సేపు ఏం జరుగుతున్నదో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొన్నది. దీంతో మహిళలపై మంత్రి జూపల్లి అసహనం వ్యక్తం చేస్తూ.. 'గాయ్ గాయ్ చేస్తే పనులు జరుగవు' అంటూ 'మీకు ఇండ్లు రావు' అని బెదిరించేందుకు ప్రయత్నించారు. మహిళలు సైతం 2వ పేజీలో

మహిళలకు 2500 ఇచ్చేశాం

- ప్రతి పది మందిలో ఆరుగురికి అందుతున్నది 6
- మహిళా కాంగ్రెస్ చీఫ్ అల్కాలాంబ ప్రకటన
- యథా రాహుల్ తథా లీడర్స్

3 చోట్ల రేవంత్‌కు ముచ్చెమటలు

మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్‌లో అగ్నిపరీక్ష

- ఆ మూడింటిలో గెలవకపోతే రేవంత్ గ్రాఫ్ డౌన్
- ఢిల్లీలో పలుకుబడి దెబ్బతింటుందని ఆందోళన
- సీఎం పదవికే ఎసరు వస్తుందేమోనని భయం
- సొంత జిల్లా చుట్టూ సీఎం రేవంత్‌రెడ్డి చక్కర్లు
- ఇప్పటికే ఏడెనిమిదిసార్లు పాలమూరుకు టూర్
- సెంటిమెంట్ గాలంతో గట్టెక్కే ప్రయత్నాలు
- ఎవరికి వారే యుమునా తీరేగా పార్టీ నేతలు

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయంతో రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ సీట్లు గెలుచుకుంటామని భావించిన కాంగ్రెస్ పార్టీకి పోలింగ్ తేదీ దగ్గర పడుతున్నా కొద్దీ చుక్కలు కనిపిస్తున్నాయి. కనీసం గౌరవప్రదమైన సంఖ్యలోనైనా ఎంపీ సీట్లు గెలుచుకుంటామా? లేదా? అన్న భయం ఆ పార్టీని వెంటాడుతున్నది. ముఖ్యంగా పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మూడు స్థానాలు పరేషాన్ చేస్తున్నాయి. తన సొంత జిల్లాలోని మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్‌తో పాటు ఎంపీగా తన సిట్టింగ్ స్థానం మల్కాజిగిరిని గెలుచుకోవడం రేవంత్‌రెడ్డికి ప్రతిష్ఠాత్మకంగా మారింది. ఈ మూడింటిని గెలుచుకోకపోతే తన రాజకీయ భవిష్యత్తు ఏమవుతుందోనన్న దిగులు ఆయనను వెంటాడుతున్నది. ముఖ్యమంత్రి పదవిపై కన్నేసిన పార్టీలోని ఇతర నేతలు తన కుర్చీ లాగేస్తారేమోనన్న భయం ఆయనను పీడిస్తున్నది. అందుకేనేమో ఆయన పదే పదే తన సొంత జిల్లాను చుట్టి వస్తున్నారు. ఈ ఎన్నికల సమయంలో ఇప్పటికి ఆయన ఏడెనిమిదిసార్లు పాలమూరు వెళ్లివచ్చారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. తన సొంత జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి తనను రాజకీయంగా బలహీన పరిచేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఎన్నికల ప్రచార సభల్లో రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం ఆయన ఎదుర్కొంటున్న ఒత్తిడికి నిదర్శనమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, మల్కాజిగిరి సీట్లను గెలుచుకోలేకపోతే, అధిష్ఠానం దగ్గర తన పలుకుబడి తగ్గిపోతుందని, పార్టీలో ఇమేజ్ మసకబారిపోతుందనే ఆందోళనలో 2వ పేజీలో

మోదీ కరిష్మా భ్రమే!

మందిరం నినాదం ఈ ఎన్నికల్లో పనిచేయదు

- హిందీ బెల్ట్‌లో బీజేపీకి కొత్తగొచ్చే సీట్లు లేవు
- దక్షిణాది రాష్ట్రాల్లో కమలానికి రిక్తహస్తమే
- బెంగాల్, బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక.. ఈ 4 రాష్ట్రాలే ఫలితాలను నిర్ణయిస్తాయ్
- బీజేపీ ఓటమి సాధ్యమే:యోగేంద్ర యాదవ్

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ): ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని అధికారానికి దూరం చేయడం సాధ్యమయ్యే పనేనని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు యోగేంద్ర యాదవ్ అన్నారు. అయితే, ప్రతిపక్ష పార్టీలు ఆ దిశగా సరైన వ్యూహాలతో ముందుకు పోవట్లేదని పేర్కొన్నారు. మోదీ ఛరిష్మాతో ఈ ఎన్నికల్లో గట్టెక్కవచ్చని కొందరు బీజేపీ నేతలు భావిస్తున్నారని, అయితే, అదంతా ఓ భ్రమ మాత్రమేనని కొట్టిపారేశారు. పశ్చిమ బెంగాల్, బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల ఫలితాలే ఢిల్లీలో ఎవరికి అధికారం దక్కబోతున్నదన్న విషయాన్ని నిర్ణయిస్తాయని తేల్చిచెప్పారు. ఈ మేరకు కన్నడ న్యూస్ వెబ్‌సైట్ 'ఈదిన'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఇంటర్వ్యూలో యోగేంద్ర యాదవ్ కీలక వ్యాఖ్యలు

- ఈ లోక్‌సభ ఎన్నికల అనంతరం దేశంలో స్పష్టమైన మార్పు వచ్చే అవకాశమున్నది. బీజేపీని అధికారం నుంచి దూరం చేయడం సాధ్యమేనని తొలి రెండు దఫాల్లో జరిగిన పోలింగ్ సరళిని చూస్తే అర్థమవుతున్నది.
- మోదీ కరిష్మాతో ఈ ఎన్నికల్లో నెట్టుకు రావొచ్చని బీజేపీ పరివారం అనుకొంటున్నది. అయితే, అదంతా ఓ భ్రమ. మోదీ మ్యాజిక్ ఈ ఎన్నికల్లో పనిచేసే అవకాశమేలేదు.
- రామమందిరాన్ని ఎన్నికల ప్రచారాస్త్రంగా బీజేపీ వాడుకోవాలనుకొంటున్నది. అయితే, మందిరం ఉన్న యూపీలోనే అక్కడి ప్రజలు ఆ విషయాన్ని ఎప్పుడో మరిచిపోయారు.
- దేశ ప్రజలను ప్రస్తుతం ఇబ్బందులకు గురిచేస్తున్న 2వ పేజీలో



నగదు రుణం రూ.20వేలే

అంతకుమించి ఇవ్వరాదు

బ్యాంకింగేతర సంస్థలకు రిజర్వుబ్యాంక్ ఆదేశం 8